# ఇండియన్ ఎకానమీ

## ఆర్థికాభివృద్ధి

1. గున్నార్ మిర్డాల్ అభిప్రాయం ప్రకారం - అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కింది ఏ లక్షణం ఉంటుంది?

ఎ) విస్తరణ ప్రభావం అధికం బి) విస్తరణ ప్రభావాలు అసలే ఉండవు

సి) బ్యాక్ వాష్ ప్రభావాలు బలంగా ఉంటాయి డి) పైవన్నీ

2. పురాతన వ్యవసాయం, ఆధునిక పారిశ్రామిక రంగాలు కలిగిన ద్వంద్వత ఏది?

ఎ) విత్త ద్వంద్వత బి) సాంకేతిక ద్వంద్వత సి) సాంఘిక ద్వంద్వత డి) వినిమయ ద్వంద్వత

3. అభివృద్ధి నిరోధకాల్లో దేశీయ నిరోధకాలు ఏవి?

1) పేదరికం విషవలయాలు 2) మార్కెట్ అసంపూర్ణతలు

3) రాజకీయ అసమతౌల్యం 4) అల్ప ప్రాథమిక వస్తు ఎగుమతులు

ఎ) 1, 2 బి) 2, 3 సి) 2, 3, 4 డి) 1, 2, 3, 4

4. 60% వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభా కలిగిన దేశాలు ఆర్థికంగా వెనుకబడిన దేశాలు అని నిర్వచించింది... ?

ఎ) సైమన్ కుజ్నెట్స్ బి) రాగ్నర్ నర్క్స్ సి) మెహతా డి) భారత ప్రణాళికా సంఘం

5. సైమన్ కుజ్నెట్స్ అభిప్రాయం ప్రకారం అభివృద్ధి దశలను వరుస క్రమంలో అమర్చండి.

1) ప్రారంభంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

2) పారిశ్రామిక, సేవా రంగాల పాత్ర పెరుగుతుంది

3) సేవారంగ పాత్ర గణనీయంగా పెరుగుతుంది

ఎ) 1, 3, 2 బి) 2, 3, 1 సి) 3, 2, 1 డి) 1, 2, 3

6. రోస్టోవ్ అభివృద్ధి దశలను క్రమంలో అమర్చండి.

1) పూర్తి వినియోగస్థాయి 2) పరిపక్వత దశ 3) ప్లవన దశ

4) ప్లవన దశకు ముందు స్థాయి 5) సంప్రదాయ దశ

ఎ) 1, 2, 3, 5, 4 బి) 5, 4, 3, 2, 1

సి) 5, 3, 2, 4, 1 డి) 5, 1, 3, 2, 4

7. ప్లవన దశలో ఆర్థిక వ్యవస్థలో కింది ఏ మార్పులు వస్తాయని రోస్టోవ్ తెలిపారు?

1) నూతన నగరాల వృద్ధి 2) పొదుపు పెట్టుబడుల్లో 5-10% పెరుగుదల

3) సాంస్కృతిక మార్పులు 4) ఆధునిక వ్యవస్థల విస్తరణ

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3, 4 డి) 1, 4

8. కింది వాటిని జతపరచండి:

| సిద్ధాంతం | ఆర్థికవేత్త |
|---|---|
| 1) కనీస కృషి | A) లెబాన్‌స్టెయిన్ |
| 2) అల్పస్థాయి సమతౌల్యం | B) నెల్సన్ |
| 3) పెద్ద ఊపు | C) రోడాన్ |
| 4) సంతులిత వృద్ధి | D) నర్క్స్ |

ఎ) 1-A, 2-B, 3-C, 4-D బి) 1-A, 2-B, 3-D, 4-C

సి) 1-C, 2-D, 3-A, 4-B డి) 1-D, 2-C, 3-A, 4-B



R-17-09-16

**9.** కిందివాటిలో ఏది వాస్తవం? ?

1) నవకల్పనను షుంపీటర్ తెలిపారు

2) నవకల్పనల్లో భాగంగా పాత ఉత్పత్తి పద్ధతులు ప్రవేశపెట్టాలి.

ఎ) 1 వాస్తవం బి) 2 వాస్తవం

సి) 1 వాస్తవం, 2 వాస్తవం కాదు డి) 1, 2 రెండూ వాస్తవాలు కావు

**10.** ఆర్థిక వ్యవస్థలో భిన్న రంగాల్లో ఉత్పత్తిలో వచ్చిన పెరుగుదలను తెలిపేది?

ఎ) ఆర్థికాభివృద్ధి బి) సుస్థిర వృద్ధి సి) ఆర్థిక వృద్ధి డి) సమైక్యాభివృద్ధి

**11.** కిందివాటిలో సరైంది ఏది?

1) స్థూల ఉత్పత్తి = నికర ఉత్పత్తి + తరుగుదల

2) దేశీయ ఉత్పత్తి = జాతీయ ఉత్పత్తి - నికర విదేశీ ఆదాయం

ఎ) 1 సరైంది బి) 2 సరైంది సి) 1, 2 రెండూ సరైనవి డి) 1 సరైంది, 2 సరైంది కాదు

**12.** జాతీయ ఆదాయం లెక్కింపులో మినహాయించే అంశాలు ఏవి?

1) గృహిణి సేవల విలువ 2) లాటరీలు

3) మాధ్యమిక వస్తుసేవల విలువ 4) అంతిమ వస్తుసేవల విలువ

ఎ) 1, 2, 4 బి) 2, 3, 4 సి) 1, 2, 3 డి) 1, 3, 4

**13.** కిందివాటిలో ఆధార సంవత్సరంగా ప్రకటించనిది ఏది?

ఎ) 2004-5 బి) 2011-12 సి) 1999-2000 డి) 1992-93

**14.** నిర్ణీత సంవత్సరంలో చేసిన పెట్టుబడులను జాతీయాదాయంలో శాతంగా చెప్పడాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) పెట్టుబడి రేటు బి) మూలధన కల్పన రేటు

సి) స్థూల మూలధన కల్పన రేటు డి) పైవన్నీ

**15.** దేశంలో పొదుపును ప్రోత్సహిస్తున్న ప్రధాన రంగాలు?

ఎ) కుటుంబ రంగం బి) ప్రభుత్వ రంగం సి) సంస్థలు డి) పైవన్నీ

**16.** స్థూల స్థిర మూలధన కల్పన రేటుకు సంబంధించిన వాస్తవ అంశాలు ఏవి?

1) 2013-14 నాటికి ఈ రేటు 29.8%

2) గత దశాబ్దంలో అత్యధిక వృద్ధిరేటు 33.6% (2011-12)

ఎ) 1 మాత్రమే వాస్తవం బి) 2 మాత్రమే వాస్తవం

సి) 1, 2 రెండూ వాస్తవం డి) 1, 2 రెండూ వాస్తవం కాదు

**17.** భారత జాతీయ ఆదాయంలోని వివిధ రంగాల వాటాలను అవరోహణ క్రమంలో అమర్చండి.

1) వ్యవసాయ రంగం 2) పారిశ్రామిక రంగం 3) సేవారంగం

ఎ) 1, 2, 3 బి) 3, 2, 1 సి) 1, 3, 2 డి) 2, 3, 1

**18.** కిందివాటిలో తలసరి ఆదాయాన్ని తెలిపే అంశం ఏది?

ఎ) జాతీయాదాయం + జనాభా బి) జాతీయాదాయం ÷ జనాభా

సి) జాతీయాదాయం × జనాభా డి) జాతీయాదాయం − జనాభా

**19.** ఒక ఏడాది జాతీయ ఆదాయాన్ని గత ఏడాది ధరలతో పోలిస్తే ఆ ఆదాయాన్ని కింది విధంగా పిలుస్తారు...

1) నిలకడ ధరల్లో జాతీయాదాయం 2) స్థిర ధరల్లో జాతీయాదాయం

3) వాస్తవిక ధరల్లో జాతీయాదాయం 4) నిజ ధరల్లో జాతీయాదాయం

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3, 4 డి) 1, 3

**20.** కిందివాటిలో పరిమాణాత్మక ఆర్థికాభివృద్ధి సూచికలు?

1) అక్షరాస్యత 2) ఆయుఃప్రమాణం 3) తలసరి ఆదాయం 4) జీవన ప్రమాణ స్థాయి

ఎ) 1, 2, 4 బి) 1, 2, 3 సి) 2, 3, 4 డి) 1, 3, 4

**21.** పరిమిత ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అంశాలు ఏవి?

1) దేశీయ, జాతీయ ఆదాయాలు సమానం

2) దేశీయ ఆదాయం కంటే జాతీయాదాయం ఎక్కువ

ఎ) 1 వాస్తవం బి) 2 వాస్తవం

సి) 1 వాస్తవం, 2 కాదు డి) 1, 2 వాస్తవం కాదు

**22.** కనీస అవసరాలు లేని స్థితి?

ఎ) కనీస పేదరికం బి) సాపేక్ష పేదరికం సి) నిరపేక్ష పేదరికం డి) ఏదీకాదు

**23.** అభివృద్ధి చెందుతున్న భారతదేశంలోని పేదరికం ఏ రకమైంది?

ఎ) సాపేక్ష పేదరికం బి) నిరపేక్ష పేదరికం సి) చక్రీయ పేదరికం డి) ఏదీకాదు

**24.** భారతదేశంలోని పేదరికం గురించి దాదాబాయ్ నౌరోజీ రచించిన గ్రంథం?

ఎ) పావర్టీ ఇన్ ఇండియా బి) దాస్ క్యాపిటల్

సి) ప్లాన్‌డ్ ఎకానమీ ఫర్ ఇండియా డి) పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా

**25.** 1960-61 లో దండేకర్, రథ్‌ల అంచనా ప్రకారం భారతదేశ పేదరికం?

ఎ) 31% బి) 41% సి) 61% డి) 39%

**26.** 1979 లో నిర్ణయించిన పేదరిక రేఖకు చెందిన అంశాలు?

1) గ్రామాల్లో 2400 క్యాలరీలు 2) పట్టణాల్లో 2100 క్యాలరీలు

3) గ్రామాల్లో 2100 క్యాలరీలు 4) పట్టణాల్లో 2400 క్యాలరీలు

ఎ) 1, 2 బి) 2, 4 సి) 3, 4 డి) 2, 3

**27.** సురేష్ టెండుల్కర్ కమిటీ అంచనాల ప్రకారం 2011-12 సంవత్సరానికి సంబంధించని పేదరికం అంశాలు ఏవి?

1) భారత పేదరికం 21.9% 2) గ్రామీణ పేదరికం 25.7%

3) పట్టణ పేదరికం 13.7% 4) పేదల సంఖ్య 1100 మిలియన్లు

ఎ) 1, 2, 4 బి) 2, 3, 4 సి) 1, 4 డి) 4 మాత్రమే

**28.** కిందివాటిలో వాస్తవం ఏది?

1) సమాజ అభివృద్ధి పథకం - 1952

2) జాతీయ విస్తరణ సేవా పథకం - 1953

ఎ) 1 వాస్తవం బి) 2 వాస్తవం సి) 1, 2 వాస్తవాలు డి) 1, 2 వాస్తవాలు కాదు

**29.** పేదరికాన్ని నిర్ణయించే అంశం ఏది?

1) అవిద్య 2) అల్ప నైపుణ్యం 3) అనారోగ్యం

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 3 డి) 1, 2, 3

**30.** తల లెక్కింపు పద్ధతి ఆధారంగా పేదరికాన్ని లెక్కించే పద్ధతిని రూపొందించింది ఎవరు?

1) దండేకర్ 2) రథ్ 3) సుందరం 4) దత్

ఎ) 1, 2 బి) 2, 3 సి) 3, 4 డి) 1, 4

**31.** లారెంజ్ వక్రరేఖ తెలిపే అంశాలు ఏవి?

1) ఇది ఆదాయ అసమానతలు తెలుపుతుంది.

2) వాస్తవ ఆదాయాలు పంపిణీ జరిగే విధానాన్ని తెలుపుతుంది.

ఎ) 1 వాస్తవం బి) 2 వాస్తవం సి) 1, 2 రెండూ వాస్తవాలే డి) 1, 2 అవాస్తవాలు

**32.** అభివృద్ధి చెందిన దేశాల్లో ఏర్పడే తాత్కాలిక నిరుద్యోగిత రకాలు?

1) రుతు సంబంధ 2) చక్రీయ 3) ప్రచ్ఛన్న 4) అల్ప

ఎ) 1, 3 బి) 1, 2 సి) 2, 3 డి) 3, 4

**33.** భారత్‌లో నిరుద్యోగిత రకాలు ఏవి?

1) ప్రచ్ఛన్న 2) వ్యవస్థాపూర్వక 3) రుతు సంబంధ 4) విద్యావంతుల

ఎ) 1, 2 బి) 2, 3, 4 సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

**34.** ఆమ్ ఆద్మీ బీమా యోజన (AABY) పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

ఎ) 2007 బి) 2008 సి) 2005 డి) 2012

**35.** 'స్మార్ట్ సిటీలు' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 2015 బి) 2011 సి) 2014 డి) 2012

**36.** ఒక సంవత్సరంలో 6 నెలల కంటే తక్కువ ఉపాధి కలవారు?

ఎ) ప్రధాన శ్రామికులు బి) అప్రధాన శ్రామికులు సి) ఉపాంత శ్రామికులు డి) నిరుద్యోగ శ్రామికులు

**37.** నిరుద్యోగ నిర్మూలన చర్యలు కానివి ఏవి?

1) వ్యవసాయ వృద్ధి 2) జనాభా వృద్ధి 3) పారిశ్రామిక వృద్ధి

4) మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు

ఎ) 1, 2 బి) 2, 3 సి) 3, 4 డి) 2, 4

**38.** ప్రచ్ఛన్న నిరుద్యోగుల అదనపు ఉత్పాదక సామర్థ్యం?

ఎ) ధనాత్మకం బి) రుణాత్మకం సి) అస్థిరం డి) స్థిరం

**39.** వ్యక్తి ఆదాయం, వ్యక్తి పన్నులకు మధ్య తేడా తెలిపే భావన?

ఎ) వ్యక్తి పొదుపు బి) వ్యక్తి పన్నేతర ఆదాయం సి) వ్యయార్హ ఆదాయం డి) తలసరి వ్యయం

**40.** ఆర్థిక సంస్కరణల అనంతరం రెండు దశాబ్దాల (1991-2011) వరకు జాతీయాదాయ వృద్ధి రేటు?

ఎ) 4.8% బి) 6.4% సి) 7.1% డి) 8.5%

**41.** ఉత్పత్తి విధానాలను కేంద్ర సంస్థ నిర్ణయించడమే ప్రణాళిక అని నిర్వచించింది?

ఎ) ప్రపంచ బ్యాంక్ బి) ప్రణాళికా సంఘం సి) డికెన్‌సన్ డి) హిక్స్

**42.** దేశానికి ప్రణాళికా సంఘం అవసరాన్ని మొదటగా తెలిపింది?

ఎ) మోక్షగుండం విశ్వేశ్వరయ్య బి) ఎం.ఎన్. రాయ్

సి) సుభాష్‌చంద్ర బోస్ డి) అగర్వాల్

**43.** ప్రభుత్వ రంగ పాత్ర తగ్గించుకుని ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యం ఇచ్చే ప్రణాళిక? *జ: ఎ*

ఎ) మార్కెట్ ప్రణాళిక బి) కేంద్రీకృత ప్రణాళిక సి) వనరుల ప్రణాళిక డి) విత్త ప్రణాళిక

**44.** మొదటి ప్రణాళికలో అధిక వ్యయం చేసిన రంగాలు ఏవి? *జ: ఎ*

ఎ) వ్యవసాయం, నీటి పారుదల బి) సాంఘికసేవలు

సి) విద్యుత్, శక్తి డి) పరిశ్రమలు, ఖనిజాలు

**45.** మానవ అభివృద్ధి సూచి -2015 ప్రకారం భారత్ ఏ స్థానంలో ఉంది? జ: బి

ఎ) ఉన్నత బి) మధ్యమ సి) అధమ డి) ఏదీకాదు

**జవాబులు**

1-సి; 2-బి; 3-డి; 4-డి; 5-డి; 6-బి; 7-సి; 8-ఎ; 9-సి; 10-సి; 11-సి; 12-సి; 13-డి; 14-డి; 15-డి; 16-సి; 17-బి; 18-బి; 19-సి; 20-బి; 21-సి; 22-సి; 23-బి; 24-డి; 25-బి; 26-ఎ; 27-డి; 28-సి; 29-డి; 30-ఎ; 31-సి; 32-బి; 33-డి; 34-ఎ; 35-ఎ; 36-సి; 37-డి; 38-బి; 39-సి; 40-బి; 41-సి; 42-సి; 43-ఎ; 44-ఎ; 45-బి.

*- దాసరి రాజేందర్*

www.eenadupratibha.net
www.eenadupratibha.net